శ్రీరస్తు

లింగాష్టకమ్

శుభమస్తు

- భావార్థముతో -



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

లింగాష్టకమ్ - భావార్థముతో.

01.బ్రహ్మమురారి సురార్చిత లింగం
నిర్మలభాసిత శోభిత లింగమ్।
జన్మజ దుఃఖ వినాశక లింగం
తత్-ప్రణమామి సదాశివ లింగమ్॥

బ్రహ్మ, విష్ణువుల చేతను, యితర దేవతల చేతను ఆరాధించబడునట్టిదియు - నిర్మలమైన కాంతితో ప్రకాశించునట్టిదియు - ఈ లోకమున జన్మించుటవలన కలుగు సమస్త దుఃఖములను నశింపజేయునట్టిదియు అగు మంగళకరమైన శివలింగమునకు ప్రణమిల్లుచున్నాను.

బ్రహ్మ, విష్ణు దేవతలు వల్ల పూజింపబడే లింగం - నిర్మలమైన హృదయం వల్ల అలంకరించిన లింగం - జన్మ వల్ల పుట్టిన బాధలను తొలగించే లింగం - ఓ సదాశివ లింగం నీకు నమస్కారము.

- - - - - -

02. దేవముని ప్రవరార్చిత లింగం
కామదహన(కామదహం) కరుణాకర లింగమ్।
రావణ దర్ప వినాశన(క) లింగం
తత్-ప్రణమామి సదాశివ లింగమ్॥

దేవతల చేతను, మునులచేతను అర్చించబడునట్టిదియు - కరుణకు నిలయమైనట్టిదియు, కామమును దహించునట్టిదియు - రావణుని అహంకారమును నిర్మూలించునట్టిదియు అగు మంగళకరమైన శివలింగమునకు ప్రణమిల్లుచున్నాను.

దేవాదిమునులు, మహాఋషులు పూజించే లింగం - మన్మధుని దహనం చేసిన అపారమైన కరుణగల లింగం - రావణుని గర్వాన్ని అణిచిన లింగం - ఓ సదాశివ లింగం నీకు నమస్కారము.

- - - - - -

03. సర్వ సుగం(ధి)ధ సులేపిత లింగం
బుద్ధి వివర్ధన కారణ లింగమ్।
సిద్ధ సురాసుర వందిత లింగం
తత్-ప్రణమామి సదాశివ లింగమ్॥

పరిమళభరితమైన గంధము పూయబడినదియు - సద్బుద్ధి వృద్ధి పొందుటకు కారణ భూతమైనదియు - సిద్ధపురుషులచేతను, దేవదానవుల చేతను నమస్కరింపబడు నట్టిదియు అగు మంగళకరమైన శివలింగమునకు ప్రణమిల్లుచున్నాను.

అన్ని మంచి గంధాలు అలమిన లింగం - బుద్ధి వికాశానికి కారణమైన లింగం సిద్ధులు, దేవతలు, రాక్షసుల చేత కీర్తించబడే లింగం - ఓ సదాశివ లింగం నీకు నమస్కారము.

- - - - - -

04. కనక మహామణి భూషిత లింగం
ఫణిపణి వేష్టిత శోభిత లింగమ్।
దక్ష సుయజ్ఞ వినాశన(క) లింగం
తత్-ప్రణమామి సదాశివ లింగమ్॥

బంగారము చేతను, గొప్ప మణుల చేతను అలంకరింపబడినదియు - నాగరాజైన వాసుకిచే చుట్టుకొనబడి శోభిల్లునదియు - దక్షప్రజాపతి యజ్ఞమును నాశనము చేసినట్టిదియు అగు మంగళకరమైన శివలింగమునకు ప్రణమిల్లుచున్నాను.

బంగారం, మహామణుల చేత అలంకరించబడిన లింగం - నాగరాజు నివాసం చేత అలంకరింపబడిన లింగం - దక్షుడు చేసిన యజ్ఞమును నాశనం చేసిన లింగం - ఓ సదాశివ లింగం నీకు నమస్కారము.

- - - - - -

05. కుంకుమ చందన లేపిత లింగం
పంకజ హార సుశోభిత లింగమ్।
సంచిత పాప వినాశన(క) లింగం
తత్-ప్రణమామి సదాశివ లింగమ్॥

కుంకుమ, చందనములు పూయబడినదియు - తామర మాలలతో చక్కగా ప్రకాశించునదియు - గత జన్మలో చేసిన పాపములను నాశనము చేయునదియు అగు మంగళకరమైన శివలింగమునకు ప్రణమిల్లుచున్నాను.

కుంకుమ గంధములు పూయబడిన లింగం - కలువల మాలచేత అలంకరించిన లింగం - మాకు సంక్రమించిన సకల పాపాలను తొలగించే లింగం - ఓ సదాశివ లింగం నీకు నమస్కారము.

\- - - - - -

06. దేవగణార్చిత సేవిత లింగం
భావై-ర్భక్తిభిరేవ చ లింగమ్।
దినకర కోటి ప్రభాకర లింగం
తత్-ప్రణమామి సదాశివ లింగమ్॥

దేవతలు యితర దేవ గణములచే ధృడమైన భక్తిభావముచే అర్చించబడునదియు - కోటి సూర్యుల కాంతులచే వెలుగునట్టిదియు అగు మంగళకరమైన శివలింగమునకు ప్రణమిల్లుచున్నాను.

దేవగణాలచేత పూజించి సేవింపబడే లింగం - మంచి భావంతో, భక్తి శ్రద్ధలతో పూజించే లింగం - కోటి సూర్య కాంతులతో కనిపించే ప్రకాశవంతమైన లింగం - ఓ సదాశివ లింగం నీకు నమస్కారము.

\- - - - - -

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

07. అష్టదళోపరివేష్టిత లింగం
సర్వసముద్భవ కారణ లింగమ్।
అష్టదరిద్ర వినా(శిత)శన లింగం
తత్-ప్రణమామి సదాశివ లింగమ్॥

అష్టదళ పద్మములచే విరాజిల్లునట్టిదియు - సమస్త సృష్టి ఆవిర్భావమునకు కారణభూతమైనదియు - ఎనిమిది విధములైన దారిద్ర్యములను నాశనము చేయునదియు అగు మంగళకరమైన శివలింగమునకు ప్రణమిల్లుచున్నాను.

ఎనిమిది ఆకులమీద నివశించే లింగం - అన్ని పనులు సక్రమముగా జరిపించే లింగం - అష్టదరిద్రాలను నాశనం చేసే లింగం - ఓ సదాశివ లింగం నీకు నమస్కారము.

- - - - - -

08. సురగురు సురవర పూజిత లింగం
సురవన పుష్ప సదార్చిత లింగమ్।
పరమపదం(పరాత్పరం) పరమాత్మక లింగం
తత్-ప్రణమామి సదాశివ లింగమ్॥

దేవగురువైన బృహస్పతిచేతను, దేవతలచేతను పూజింపబడునట్టిదియు - నందన వనములోని పుష్పములచే ఎల్లప్పుడు పూజింపబడునదియు, పరమపదమైనదియు, పరమాత్మ స్వరూపమైనట్టిదియు అగు మంగళకరమైన శివలింగమునకు ప్రణమిల్లు చున్నాను.

దేవగురువు, దేవతల చేత పూజింపబడే లింగం - దేవ వనములో పుష్పించే పూలతో పూజింపబడే లింగం - అటువంటి శివలింగమే నా సన్నిధి, నాకు స్వర్గము - ఓ సదాశివ లింగం నీకు నమస్కారము.

- - - - - -

Kiron Type Institute

09. లింగాష్టకమిదం పుణ్యం యః పఠేశ్శివ సన్నిధౌ।
శివలోకమవాప్నోతి శివేన సహ మోదతే॥

ఈ లింగాష్టకమును శివసన్నిధిలో పఠించినచో వారు శివలోకమును చేరి శివునితో కలిసి ఆనందమును పొందుదురు.

పావనమైన ఈ లింగాష్టకమును ఎవరు శివసాన్నిధ్యంలో స్తుతిస్తారో, వారికి శివలోకప్రాప్తి కలిగి, శివుని అనుగ్రహమును పొందుతారు.

\- - - - -

\- - - = - - -



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)

Kiron Type Institute